నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

మంగళవారం 7 నవంబర్ 2023 TUESDAY, NOVEMBER 7, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12




రాజీనామా పత్రాలు చూపుతున్న సంజీవ్‌రెడ్డి, సాజిద్‌ఖాన్, సుజాత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



# కాంగ్రెస్ ఖతం

## సాజిద్‌ఖాన్, సుజాత, సంజీవ్‌రెడ్డి రాజీనామా

..2లో

**ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ఖతం అయింది.** టికెట్ల పంచాయతీ రాజీనామాలకు దారి తీసింది. హస్తం అధిష్ఠానం సీనియర్లను కాదని కంది శ్రీనివాస్‌రెడ్డికి కేటాయించడంతో పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మంత్రి రామచంద్రారెడ్డి మేనల్లుడు, సీనియర్ నాయకుడు సంజీవ్‌రెడ్డి, వివిధ విభాగాల నాయకులు పార్టీ సభ్యత్వానికి, తమ పదవులకు రాజీనామాలు చేశారు. సోమవారం ఆదిలాబాద్‌లో మాజీ మంత్రి రామచంద్రారెడ్డి ఇంట్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. టికెట్ ఇస్తామంటూ ఐదేండ్లుగా వెట్టిచాకిరీ చేయించుకున్న కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నమ్మక ద్రోహం చేశారని మండిపడ్డారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ కంటతడి పెట్టారు. కార్యకర్తల సూచనల మేరకు కాంగ్రెస్ రెబల్‌గా సంజీవ్‌రెడ్డిని పోటీలో నిలుపాలని నాయకులు నిర్ణయించారు. **- ఆదిలాబాద్, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ)**



కంటతడి పెట్టుకుంటున్న సంజీవ్‌రెడ్డి, సాజిద్‌ఖాన్, సుజాత

- కంటతడి పెట్టిన ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు
- రేవంత్ వెట్టిచాకిరీ చేయించుకుని నమ్మక ద్రోహం చేశాడు..
- అధిష్ఠానానికి బుద్ధి చెబుతాం : కాంగ్రెస్ సీనియర్లు
- రెబల్‌గా మాజీ మంత్రి రామచంద్రారెడ్డి మేనల్లుడు సంజీవ్‌రెడ్డి పోటీ

## వివేక్‌కు డిపాజిట్ రాకుండా ఓడిస్తాం

కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి నచ్చకే రాజీనామా

..2లో

- సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతా..
- మంచిర్యాల ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి బోడ జనార్దన్

# 9 నామినేషన్లు

**ఆదిలాబాద్‌లో 4, ముథోల్ 2, మిగతా చోట్ల ఒక్కోటి చొప్పన..**

..2లో

**ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లోని** ఐదు నియోజకవర్గాలకు గాను సోమవారం 7 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆదిలాబాద్ 4, బోథ్ 1, నిర్మల్ 1, ముథోల్ 2, ఖానాపూర్ 1 నామినేషన్లు పడ్డాయి. ఖానాపూర్‌లో ఇక బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా జాదవ్ అనిల్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాహత్‌బాజ్‌పేయికి కుటుంబ సభ్యులతో కలిసి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందించారు. **- బోథ్, నవంబర్ 6**



బోథ్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న అనిల్ జాదవ్



మందమర్రి బహిరంగ సభకు ఏర్పాటు చేసిన వేదిక

# కార్మిక క్షేత్రానికి కేసీఆర్

**నేడు చెన్నూర్ నియోజకవర్గంలో 'ప్రజా ఆశీర్వాద సభ'**

- రేపు కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి సెగ్మెంట్లలో పర్యటన
- మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాట్లు
- గులాబీ మయమైన సభా ప్రాంగణం చుట్టు పక్కల ప్రాంతాలు
- నియోజకవర్గాల నలుమూలల నుంచి భారీగా జన సమీకరణ

..2లో

**నల్ల సూర్యుల ఆశాకిరణం,** సింగరేణి ప్రగతి ప్రధాత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు(మంగళవారం) చెన్నూర్ నియోజకవర్గంలో పర్యటించను న్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి, విప్ బాల్క సుమన్‌కు మద్దతుగా కార్మిక క్షేత్రమైన మందమర్రిలో నిర్వహించే 'ప్రజా ఆశీర్వాద సభ'లో పాల్గొని ప్రసంగించనున్నారు. మంచిర్యాల జిల్లాలో జరిగే తొలి సభ కావడంతో సుమన్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని జన సమీకరణ చేస్తున్నారు. జనాన్ని తరలించడానికి 800 ప్రత్యేక బస్సులు, ప్రైవేట్ వాహనాలు ఏర్పాటు చేశారు. దాదాపు 50 వేలకుపైగా జనాన్ని తరలించాలని లక్ష్యంగా పెట్టుకోగా.. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. బుధవారం కూడా సీఎం కేసీఆర్ కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు.

**- మంచిర్యాల, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**